# ప్రభుత్వ భీమా శాఖ, ఆంధ్ర ప్రదేశ్,హైదరాబాదు

మెమో నెం. 03/సాధారణ-II/2005-06/2009-10/2015-16 తేదీ: 27-04-2016

విషయము : బీమా - 2015 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారము మూలవేతనంపై 20% వరకు ప్రీమియం తగ్గింపు చేయు ప్రతిపాదనలలో తగు మార్పులు చేయుచూ - ఉత్తర్వులు జారీచేయుట - గురించి.

నిర్దేశము : 1. ప్రభుత్వ ఉత్తర్వుల నెం.(26), ఆర్థిక మరియు ప్రణాళిక (ఆ.వి.పరిపాలన-II) శాఖ, తేదీ: 22-02-1995.

2. ఈ కార్యాలయ మెమో నెం.12/సాధారణ/1986-87, తేదీ: 09-05-1995.

3. ఈ కార్యాలయ మెమో నెం.03/సాధారణ/2005-06, తేదీ: 16-05-2006.

4. ఈ కార్యాలయ మెమో నెం.03/సాధారణ/2005-06/2009-10, తేదీ: 05-06-2010.

5. ఈ కార్యాలయ మెమో నెం.03/సాధారణ/2005-06/2009-10, తేదీ: 17-08-2010.

6. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జి.ఓ.ఎం.ఎస్.36, ఆర్థిక (DI&IFI) శాఖ, తేదీ: 05-03-2016.

7. ఈ కార్యాలయ మెమో నెం.03/సాధారణ/2005-06/2009-10, తేదీ: 16-03-2016

000

1. జిల్లా బీమా అధికారుల దృష్టిని పై విషయమునకు తీసుకొనివస్తూ తెలియచేయునది ఏమనగా నిర్దేశము (1) మరియు (2) నందు ప్రభుత్వ / నిర్దేశాలయపు ఉత్తర్వులననుసరించి 2015 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారము మూలవేతనంపై 20% వరకు నెలసరి ప్రీమియం తగ్గింపు చేయుచూ, ప్రతిపాదనలు సమర్పించినచో అట్టి ప్రతిపాదనలు నిర్దేశము (7) నందు తెలియచేసిన విషయమునలు సవరిస్తూ ఈ క్రింది విధముగా మార్పులు చేయడమైనది.

2. పాలసీదారుల బీమా మొత్తము రూ.10 లక్షలు మించినచో (అన్ని పాలసీలు కలుపుకొని) అట్టి పాలసీదారులు ప్రధాన కార్యాలయ స్థాయిలోవున్నచో సివిల్ సర్జన్ మరియు మండల స్థాయిలో వున్నచో అసిస్టెంటు సివిల్ సర్జన్ నుండి గుడ్ హెల్త్ సర్టిఫికెట్ పొంది ఉద్యోగి గత (3) సంవత్సరముల కాలములో వైద్య కారణములపై వినియోగించిన సెలవులకు సంబంధించి సెలవు వివరములు (సర్వీసు రిజిష్టరులోని నకలు ప్రతులను) సంబంధిత D.D.O / అధికారిచే ధృవీకరించి అట్టి ధృవీకరణ పత్రమును ప్రతిపాదనతోపాటు సమర్పించినచో అట్టి ప్రతిపాదనలను నిబంధనల ప్రకారము ప్రాసెస్ చేయవలసిందిగా ఆదేశించడమైనది.

2వ పేజి చూడుము

3. పాలసీదారు మొదటి పాలసీ కొత్త పి.ఆర్.సి, 2015 ప్రకారము ప్రతిపాదన సమర్పించినచో అట్టి వారికి మొదట వారి Basic Pay ప్రకారము పాలసీ జారీచేయవలెను.

4. పాలసీదారు కొత్త పి.ఆర్.సి, 2015 ప్రకారము ప్రతిపాదన సమర్పించినచో అట్టి వారికి 01-04-2016 నుండి ఒ.ఆర్ నిబంధనల మేరకు అమలులోనికి తీసుకొనవలెను.

5. ప్రభుత్వ ఉద్యోగులందరికి Employees Health Scheme వున్నందున వారికి ప్రభుత్వమే ఆరోగ్య భద్రత కల్పించుచున్నందున వారి వ్యక్తిగత ఆరోగ్యమును ప్రమాణికముగా భావించవచ్చును. ఎవరైతే వారు (10) లక్షలు బీమా దాటినచో (అన్ని పాలసీలు కలుపుకొని పేరా (2) నందు తెలిపిన వివరములు సేకరించి పాలసీలు జారీచేయవలెను.

6. ప్రతిపాదకునికి ప్రమాదకరమైన వ్యాధులు ఎ. క్యాన్సర్ బి. మూత్రపిండముల వ్యాధి సి. గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రతిపాదకులు మొదటి లేక అదనపు ప్రతిపాదనలను మూలవేతనముతో సంబంధము లేకుండా స్లాబు రేటులో మొదటి స్లాబు అయిన రూ.500/- నెలసరి ప్రీమియం వరకు మాత్రమే అన్ని పాలసీలు కలుపుకొని ఆమోదించవలసినదిగా సూచించటమైనది.

7. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జి.ఓ.ఎం.ఎస్.36, ఆర్థిక (DI&IFI) శాఖ, తేదిః 05-03-2016 ప్రకారము కంప్యూటర్ నందు మార్పులు చేయబడినవి, తదనంతరం ప్రతిపాదనలపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది. మరియు 9వ పి.ఆర్.సిలో వున్న (21-53 సంవత్సరములు Sum Assured టేబుల్), 10వ పి.ఆర్.సిలో వున్న (21-55 సంవత్సరములు Sum Assured టేబుల్) మనుగడలో వుంచడమైనదని తెలియచేయడమైనది.

8. అన్ని జిల్లా బీమా కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన వ్యాపారము ప్రాముఖ్యతను గుర్తించి త్వరితగతిన పాలసీలు జారీచేసి, శాఖ యొక్క బీమా సేవలను మరింత పాలసీదారులకు త్వరితగతిన అందే విధముగా కృషి చేయవలసినదిగా ఆదేశించడమైనది.

9. జిల్లా బీమాధికారులు పై సూచనలకు తప్పనిసరిగా పాటించవలసినదిగాను మరియు మీ కార్యాలయ సిబ్బందికి తెలియజేయవలసినదిగా ఆదేశిస్తూ, ఈ మెమోను మీ కార్యాలయములో స్వీకరించగనే స్వీకృతి రశీదు పంపవలసినదిగా కోరడమైనది.

బీమా సంచాలకులు

జిల్లా బీమాధికారి,
జిల్లా బీమా కార్యాలయము,
...................................